

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



శనివారం 31 జనవరి 2026 8 పేజీలు


ఎన్నికల అధికారులు బాధ్యతాయుతంగా

# విధులు నిర్వర్తించాలి

## - ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు గాను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పి ఓ లు, ఎ పి ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ హాజరై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. పోలింగ్ రోజు ఎదురయ్యే వివిధ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, ఎన్నికల సంఘం (మిగతా 2లో)





విద్యార్థుల సంక్షేమానికి

# ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలి

## - కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల భద్రత, సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, హాస్టళ్ల ప్రాంతీయ సమన్వయకర్తలు (ఆర్.సీ.ఓ)లు, నిర్వాహకులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. ఇటీవల కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకున్న సంఘటనలను ఉటంకిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ తరహా ఉదంతాలు చోటుచేసుకోకుండా పిల్లల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి బాలికల వసతి గృహాలు, గురుకులాల నిర్వహణ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలికల హాస్టళ్లలో ఇతరులు ఎవరూ ప్రవేశించకుండా కట్టడి చేయాలని, తల్లిదండ్రులు వస్తేనే వారి వెంట ఇంటికి పంపాలని సూచించారు. సీ.సీ కెమెరాలు తప్పనిసరిగా పని చేయాలని అన్నారు. వసతి గృహాల ప్రాంగణాలు, పరిసరాలలో ఎక్కడైనా గుంతలు వంటివి ఉంటే తక్షణమే పూడ్చి వేయించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, శుభ్రమైన నీటి సరఫరా, ఆహార పరిశుభ్రత, పౌష్టిక ఆహారం అందించడానికి కావలసినటువంటి ఏర్పాట్లను అనునిత్యం పర్యవేక్షించాలన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల లోని పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు, గడ్డి వంటివి పెరగకుండా చూడాలని, పాముకాటు వంటి ప్రమాదాల నివారణకు (మిగతా 2లో)

# లీకేజీకి మరమ్మత్తులు చేయించిన అధికారులు

**సూర్య బాల్కొండ**

సూర్య ఎఫెక్ట్

బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామం లో వృధాగా... మిషన్ భగీరథ నీళ్లు అనే శీర్షిక సూర్య దిన పత్రిక జిల్లా సంచికలో గురువారం వేలు వడింది.దీంతో అధికారులు వెంటనే స్పందించి మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజ్ కు మరమ్మత్తులు చేయించారు. 12వ



వార్డులో పైప్ లైన్ లీకేజీ వల్ల నీళ్లు వృధాగా పోతున్నాయని, అధికారులు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొందని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలమార్లు అధికారులకు సమస్యను విన్నవించిన స్పందించలేదు. శుక్రవారం మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు ఆగమేఘల మీద పైప్ లైన్ లీకేజీ వ్యవస్థను పరిశీలించి మరమ్మత్తులు చేయించారు. దీంతో గ్రామ ప్రజలు సూర్య దినపత్రికకు అభినందనలు తెలియజేశారు.

# బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం ఖాయం

## - మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం ఖాయమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు అన్నారు. శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయగా, అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. శుక్రవారం బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది అభ్యర్థులతో కలిసి బిచ్కుంద మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పార్టీ శ్రేణులు, (మిగతా 2లో)





# నామినేషన్ కేంద్రాల పరిశీలన

**సూర్య భీమ్‌గల్**



రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నామినేషన్ కేంద్రాలను జిల్లా జనరల్ అబ్జర్వర్ సీ హెచ్ సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. భీమ్‌గల్ ఎంపీడీఓ, ఐకేపీ కార్యాలయల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో విధి నిర్వహణ లో ఉన్న రిటర్నింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ పార్టీ ల నుండి, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ చేసేందుకు సమర్పిస్తున్న నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. ఎన్నికల నియమావలి తప్పనిసరిగా పాటించాలన్నారు. మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్, తహసీల్దార్ మొహమ్మద్ షబ్బీర్, ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ ఉన్నారు.

**- పోలీసుల బందోబస్త్ ఏర్పాటు**

రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేశారు. నామినేషన్ చివరి రోజు (మిగతా 2లో)

# ఎన్నికల అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు శిక్షణ లో భాగంగా ఎన్నికల అధికారులకు అవగాహన కల్పిస్తూ మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా ,ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడేందుకు పోలింగ్ ఆఫీసర్పిఓ అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ఏ పి ఓ లు కీలక పాత్ర పోషిస్తారని, పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రంలో మొత్తం ప్రక్రియను సజావుగా నిర్వహించడం పి ఓ యొక్క ప్రధాన బాధ్యత అని అన్నారు. ఓటింగ్ ప్రారంభానికి ముందు పోలింగ్ సామగ్రి సక్రమంగా ఉందో లేదో పరిశీలించడం, మాక్ పోలింగ్ నిర్వహించడం, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేయడం వంటి బాధ్యతలు నిర్వహించాలని, ఓటర్ల గుర్తింపు, ఓటరు జాబితా ప్రకారం ఓటు హక్కు కల్పించడం, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం పి ఓ ఎ పి ఓ ల సంయుక్త బాధ్యత. ఎన్నికల సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడటం, సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం కూడా వారి విధుల్లో భాగం అని, అలాగే పోలింగ్ ముగిసిన అనంతరం ఓటింగ్ యంత్రాలను సీల్ చేయడం, అవసరమైన పత్రాలను పూర్తిచేసి భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడం వంటి కీలక బాధ్యతలను కూడా పిఎ పి ఓ లు నిర్వర్తిస్తారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల విశ్వసనీయతను కాపాడడంలో పిఓ ఏపిఓల పాత్ర అత్యంత కీలకమైనదని వారి నిబద్ధత, పారదర్శకత తో ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో డీఈఓ రాజు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ సంబంధిత ఎన్నికల అధికారులు, పిఓ,ఎ పి ఓ లు పాల్గొన్నారు.

# బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలతో కలిసి భారీ సంఖ్యలో ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లంతా కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన అభ్యర్థులను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. బిచ్కుంద మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాను అన్నారు. ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతీ కార్యకర్త పని చేయాలని,సర్పంచ్ ఎన్నికల్లో ఏ విధంగా అయితే సత్తా చాటామో, అంతకు రెట్టింపు ఉత్సాహంతో అత్యధిక మెజారిటీ రాబట్టి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లాలని, నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ కార్యకర్తలకు కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 16వ వార్డులో అల్లి వెంకటేష్ నామినేషన్..

**సూర్య బాన్సువాడ రూరల్**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అల్లి వెంకటేష్ నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం నిర్వహిం చిన ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. నామి నేషన్ కార్యక్ర మానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు,కార్యకర్తలు భారీగా హాజర య్యారు. ఈ సందర్భంగా డా. అచ్చుగట్ల జీవన్,గొంట్యాల బాలకృష్ణ, జంగం రాజశేఖర్ మాట్లాడుతూ 16వ వార్డు అభివృద్ధికి అల్లి వెంక టేష్ సరైన నాయకుడని పేర్కొన్నారు. ప్రజల సమ స్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సేవా భావంతో పనిచేసే వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంద నితెలిపారు. కార్యక్రమంలో అల్లి సంగమేష్, అల్లి కృష్ణ, తీర్మలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జిన్న రఘురామయ్యతో పాటు సాత్విక్, కాశీనాథ్, రాము,వసందుర్గేష్, వార్డు ప్రజలు పాల్గొని అభ్యర్థికి తమ మద్దతు తెలిపారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి వెళ్తుందని, ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థినే ఆశీర్వదిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.

## సమయపాలనను తప్పకుండా పాటించాలి

**సూర్య రెంజల్**

అంగన్వాడి కార్యకర్తలు సమయపాలనను తప్పకుండా పాటించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య సూచించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట తండాలో అంగన్వాడి కార్యకర్తల సెక్టార్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంగన్వాడి కార్యకర్తలు అందరూ సమయపాలన పాటించాలని, మెనూ ప్రకారం వంట చేయాలని తెలిపారు. ప్రతి నెల ఐదవ తేదీ లోపు పిల్లలకు బరువులు తీసి, బరువు తక్కువగా ఉన్న పిల్లలను పీహెచ్సీ కి రిఫర్ చేయాలన్నారు. బాల అమృతం, గుడ్లు పంపిణీ చేయాలని,ప్రతి ఒక్కరూ ఫోన్లో రెండు యాప్ లలో ఎన్ హెచ్ టి ఎస్ మరియు పోషణ ట్రాకర్ లో ప్రతిరోజు పిల్లల మరియు గర్భిణీ, బాలింతల హాజరు నమోదు ఆమె తెలియజేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## అహింసా మార్గం మహాత్ముడి సొంతం

### - టీపీసీసీ జనరల్ సెక్రెటరీ

**సూర్య - బిక్కనూర్**



అహింసా మార్గం జాతిపిత మహాత్మా గాంధీ సొంతమని, అహింసా మార్గంలోని దేశానికి స్వతంత్రాన్ని తీసుకువచ్చిన చరిత్ర మహాత్మా గాంధీకి దక్కుతుందని,టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, సర్పంచ్ రేఖ సుదర్శన్, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, పార్టీ నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## హక్కుల గురించి అవగాహన అవసరం

**సూర్య మోర్తాడ్**

గ్రామ ప్రజలు అందరు కలిసి మెలసి వుండాలని, షెట్ పల్లి గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్ అన్నారు. మోర్తాడ్ మండలం పరిధిలోని షెట్ పల్లి స్థానిక సచివాలయంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహనా కల్గి వుండాలని అన్నారు. ఏ సమస్య వచ్చిన సామరస్యంగా పరిష్కరించుకోవాలని, అనవసర తగాదాలకు తావు ఇవ్వవద్దని కోరారు. గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటామని, ఆయన స్పష్టం చేశారు. అందరు కలిసి వున్నప్పుడే కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోగల్గుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ సాయిరాం, గృహ సంక్షేమ శాఖ అధికారులు సాయి కుమార్ గౌడ్, సుమలత, రెవెన్యూ శాఖ జిపిఓ అన్వేష్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



# నామినేషన్ కేంద్రాల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

కావడం, నామినేషన్ వేసే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని బావించిన పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం ఐదు వరకు నామినేషన్ కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు ఎలాంటి వాహనాలు, అనుమతి లేని వ్యక్తులు రాకుండా ఏర్పాట్లు చేశారు. సుమంగళి చౌరస్తా, ముచ్కూర్ చౌరస్తా వద్ద రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థి తో ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇచ్చారు. నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి సంఘటనలు జరుగకుండా ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భీమ్‌గల్ ఇంచార్జి, ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, మోర్తాడ్, కమ్మర్ పల్లి ఎస్సై లు రాము, అనిల్ రెడ్డి, తిరుపతి బందోబస్త్ ఏర్పాటు చేశారు.

**- నేడు నామినేషన్ల పరిశీలన**

నేడు ఎంపీడీఓ కార్యాలయం లో నామినేషన్ పత్రాలను పరిశీలన చేయడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు నామినేషన్ పత్రాలను పరిశీలన చేయడం ప్రారంభం అవుతుందన్నారు. నామినేషన్ వేసిన అందరు అభ్యర్థులు ఉదయం 11 గంటలకు నామినేషన్ కేంద్రం అయిన ఎంపీడీఓ కార్యాలయానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## విద్యార్థుల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం శుభ్రమైన ఆహార పదార్థాలను అందించడానికి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడానికి, కలుషిత ఆహారం ద్వారా వ్యాధులు సోకకుండా ఫుడ్ పాయిజన్ సమస్యను నివారించడానికి శానిటేషన్ సిబ్బందికి, వంటగదిలో పని చేసే సిబ్బందికి తగిన సూచనలు చేయాలన్నారు. వంట పాత్రలు శు భ్రంగా కడిగేలా పర్యవేక్షణ జరపాలని, నిల్వ ఉంచిన నాన్ వెజ్ ను అందించకూడదని ఆదేశించారు. విద్యార్థులతో ఆప్యాయంగా వ్యవహరిస్తూ, తమ సొంత బిడ్డలుగా వారి సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, ఆర్.సీ.ఓలు, హాస్టళ్ల నిర్వాహకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యా విహారయాత్ర కు మోడల్ స్కూల్ విద్యార్థులు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని అచ్చంపేట్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం విద్యా విహార యాత్రకు వెళ్లారు. మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సాయి బాబా ఆధ్వర్యంలో 10 ప్రైవేట్ బస్సులలో 591 మంది విద్యార్థినీ విద్యార్థులు, 23 మంది సిబ్బంది వెళ్లారు. పీఎం శ్రీ పథకం, ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో 6 వ తరగతి నుండి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులను విద్యా విహారయాత్రకు తీసుకెళ్లినట్లు వైస్ ప్రిన్సిపాల్ సాయిబాబా తెలిపారు. విద్యా విహారయాత్రలో భాగంగా మెదక్ చర్చి, హైదరాబాదులో రాష్ట్రపతి భవన్, సిద్దిపేట జిల్లాలోని వర్గల్ సరస్వతి ఆలయం, వెంకటేశ్వర ఆలయం, మేడ్చల్ బద్రీనాథ్ ఆలయాలకు వెళ్లినట్లు ఆయన తెలిపారు.

## ప్రారంభమైన ద్రోణగిరి గుట్ట జాతర మహోత్సవాలు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ ద్రోణగిరి గుట్ట 'శ్రీ శివశ్రీనివాస కళ్యాణ మహోత్సవం'తో పాటు మల్లన్న జాతర ఉత్సవాలు శుక్రవారం రోజు ఉదయం ప్రారంభమైనట్లు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కట్ట మహేష్ యాదవ్ తెలిపారు. ఇట్టి ఉత్సవాలు వచ్చే నెల ఫిబ్రవరి 1వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా కొనసాగుతాయని అన్నారు. శనివారం రోజు సుదర్శన హోమం, సాయంత్రం స్వామి వారికి అభిషేకం, అలాగే 1వ తేదీ ఆదివారం రోజు ఉదయం భక్తుల సౌకర్యార్థం అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా మల్లన్న స్వామి వారి పల్లకిని ఊరేగింపుగా ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు, యాదవ సంఘ పెద్దలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య బాన్సువాడ రూరల్**

పోలింగ్ రోజు ఎన్నికల అధి కారులు అప్రమ త్తంగా ఉండాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. శుక్రవారం బాన్సువాడ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారుల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ 11వ తేదీన జరగ బోయే మునిసిపల్ ఎన్నికల సందర్భంగా తీసుకోవలసిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు



విపులం గా వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధులు కేటాయింపబడిన అధికారులు ఎవరికైనా మున్సిపాలిటీ పరిధిలో ఓటు ఉన్నట్ల యితే, ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపా తంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలన్నా రు. ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, ఎంఈఓ నాగేశ్వ రరావు, ఎన్నికల అధి కారులు, సహాయ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న స్తంభాలకు మరమ్మతులు

**సూర్య రాజంపేట**



రాజంపేటలోని పలు వీధుల్లో శుక్రవారం విద్యుత్ మరమ్మత్తు పనులు చేపట్టారు. గాంధీ గల్లీ, ఎస్సీ కాలనీ, పిట్లగల్లి, కుమ్మరి గల్లీలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేశారు. సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, కార్యదర్శి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ పనులు జరిగాయి. ప్రమాదాలకు తావులేకుండా విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.

## బాజా భజంత్రీలు తో నామినేషన్ కు బయలు దేరిన బిజెపి నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవారం స్థానిక రామాలయం నుండి బిజెపి రాష్ట్ర నాయకుల ఆధ్వర్యం లో ప్రధాన రహదారి పై బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు బాజా భజంత్రీలు తో ర్యాలీగా బయలుదేరారు స్థానిక పోలీస్ స్టేషన్ మీద గాంధీ చౌక్ మీదుగా స్థానిక మునిపల్ కేంద్రం కు చేరుకున్నారు ఎన్నిక కోడ్ ను దృష్టిలో పెట్టుకొని బిజెపి అభ్యర్థులు వారి వెంట బలపరిచే వారు మాత్రమే లోనికి వెళ్లి నట్లు తెలిపారు బిజెపి పార్టీ తరపున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారనీ. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు బాణాల ,తో పాటు బత్తిని దేవేందర్ ,మర్రి బాల కిషన్ లు పాత్రికేయుల తో మాట్లాడుతూ మున్సిపాలిటీ కి చెందిన 12 వార్డులకు గాను బిజెపి పార్టీ నుండి 12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలియజేశారు వారి వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలి

**- మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే**

**సూర్య,బీర్కూర్**



భగత్ సింగ్ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే తెలి పారు. బీర్కూరు మండల కేంద్రం లో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు బాలరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాడి దేశం కోసం ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగా లని ఆయన తెలిపారు. అతి చిన్న వయసులోనే బ్రిటీషర్లు విధించిన ఉరి శిక్షకు ప్రాణాలను అర్పించాడని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధన కోసం విద్యార్థులు భావి తరాల కొరకు ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మన అందరి పై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మతేజ, పిడిఎస్యు నాయకులు శ్రీకాంత్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాల మార్క్ఔట్ చేసిన ఎంపిడిఓ

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం శుక్రవారం మార్క్ఔట్ కార్యక్రమం నిర్వహిం చారు. లబ్ధిదారులకు ఇండ్ల నిర్మా ణం సక్రమంగా చేపట్టేలా స్థలాల ను గుర్తించి మార్కింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ బాలకృష్ణ పాల్గొని పనుల పురోగతిని పరిశీలి ంచారు. గ్రామ సర్పంచ్‌తో కలిసి లబ్ధిదారులకు అవసరమైన సూచ నలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత కాలంలో నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదా రులకు సూచించారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణాలు వేగంగా సాగేందుకు అధికా రులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

## మండల అధికారులతో సూర్య దినపత్రిక ఆవిష్కరణ

**సూర్య మోపాల్**



సూర్య దినపత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ ప్రభుత్వానికి ప్రజల మధ్య బలమైన వారధిగా విశ్వాసని య జర్నలిజంతో ముందుకు సాగుతున్న "సూర్య దినపత్రిక " 2026 సంవత్సరానికి సంబంధి ంచిన క్యాలెండర్ శుక్రవారం మోపాల్ మండలంలో ప్రముఖులు వేరు వేరుగా ఘణంగా ఆవిష్కరించారు. మండల రెవెన్యూ అధికారి, మండల ప్రజాపరిషత్ సూపరిండెంట్, మోపాల్ పోలిష్ స్టేషన్ ఇంచార్జ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వారు "సూర్యదినపత్రిక" మరింత అభివృద్ధి చెందాలని కోరారు.

## వాసవి హైస్కూల్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**సూర్య బాన్సువాడరూరల్**




కామారెడ్డి జిల్లా ఆర్టీఏ బృందం ఆధ్వర్యంలో బాన్సువాడ వాసవి హైస్కూల్‌లో శుక్రవారం రోడ్డు రవాణా – రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా ఆర్టీఏ అధికారులు విద్యార్థులకు రోడ్డు భద్రతకు సంబంధించిన పలు ముఖ్య అంశాలను వివరించా రు. రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, వాటిని ఎలా నివారించాలి, హెల్మెట్, సీటు బెల్ట్ ప్రాముఖ్యత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా "పిల్లలే తల్లి తండ్రుల మనస్సును మార్చగలిగే సాధనం" అనే ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల ద్వారా కుటుం బాలకు, సమాజానికి రోడ్డు భద్రత సందేశం చేరాల న్నదే లక్ష్యంగా పేర్కొ న్నారు. కార్యక్రమంలో పాఠశా ల కరస్పాండెంట్ పి. విజయ్, ప్రిన్సిపాల్ లక్ష్మి శ్వేత మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడతా యని అన్నారు. రోడ్డు భద్రతపై చిన్నప్పటి నుంచే అవగాహన కలిగితే ప్రమాదాలను చాలా వరకు తగ్గించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొని సహకారం అందించారు. అదే విధంగా సీఎం ట్రోఫీ ఖో ఖో పోటీల్లో వాసవి హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని ప్రథమ బహుమతిని సాధించడం గర్వకారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ముందుండటం ఆనందంగా ఉందని తెలిపారు.

## బోర్గం పాఠశాలలో షీ టీమ్ చే అవగాహనా సదస్సు

**సూర్య మోపాల్**




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోర్గం (పీ ) నందు పోలిష్ శాఖ షీటీమ్ చే పదవ తరగతి విద్యార్థు లకు అవగాహనా సదస్సు నిర్వహి ంచారు. షీ టీమ్ సబ్‌ఇన్స్పెక్టర్ స్రవంతి పాల్గొని బాలబాలికలకు పలు అంశాలపై వివరించారు.

సమాజంలో మహిళలపై జరుగుతున్న ఇబ్బందులు చుట్టూ ఉన్న వ్యక్తుల వలన కలిగే ఇబ్బందులు, కౌమార దశలో వచ్చే మార్పులు, సోషల్ మీడియా ప్రభావం అకర్శనలో పడి జీవితాలను పాడు చేసుకోవడం పలు విషయాలపై వివరించారు. పదవ తరగతి పూర్తి చేసుకొని బయటకు వెళ్తున్న క్రమంలో సమాజంలో జరిగే మార్పులు పసి గట్టి జాగ్రత్తగా ఉండే విధానం పలు విషయాలు వివరించారు. బాల బాలికలు ఎదురుకుంటున్న సమస్యలు తల్లి దండ్రులతో గాని ఉపాధ్యాయులతో గాని చర్చించాలని వివరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే షీ టీమ్ ను సంప్రదించాలని సూసిం చారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు శంకర్, కానిస్టేబుల్ రేఖరాణి. హర్శిత, శ్రీకాంత్, గాయత్రి, స్వప్న, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువను శుభ్రం చేయించిన పాలకవర్గ సభ్యులు

**సూర్య రెంజల్**



గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజల సమస్యను పరిష్కరించేందుకై పెద్ద మురికి కాల్వను శుభ్రం చేయించి నట్లు 5 వార్డు సభ్యులు షేక్ షాబిద్,6 వార్డ్ సభ్యుడు మహమ్మద్ షాహిద్ లు తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని సాతాపూర్ గ్రామంలో గల ఐదవ మరియు ఆరవ వార్డుల్లో గల పెద్ద మురికి కాలు వను జెసిపి సహాయంతో శుభ్రం చేయించినట్లు తెలిపారు. గ్రామపంచా యతీ ప్రత్యేక నిధుల నుండి అభివృద్ధిని పనులను, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ షేక్ హైమద్, గ్రామస్తులు షేక్ మౌలానా, కిష్టయ్య, సిబ్బంది ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాల కు మైక్ సెట్ అందజేసిన భాస్కర్ రెడ్డి

**సూర్య ఇందూర్**

సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామ ప్రాథమిక పాఠశాలకు డిసిసి ప్రధాన కార్యదర్శి వెలమ భాస్కర్ రెడ్డి మైక్ సెట్ (సౌండ్ బాక్స్) కొనుగోలుకు అవసరమైన 20,000లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ సహకరిం చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ యూత్ ప్రెసిడెంట్ తుంపల్లీ మహేందర్,గడ్కోల్ గ్రామ సర్పంచ్ లత శంకర్, కొండాపూర్ సర్పంచ్ శ్రీధర్, గోప్య తండా సర్పంచ్ సంతోష్, సర్పంచ్ శోభా జీవన్, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సంతోష్ నాయక్, మాజీ ఎంపీటీసీ గొల్ల లింబన్న, మామిడి రాములు, ,,ముషీర్



నగర్ మాజీ ఎంపీటీసీ నౌసీలాల్,నిరాజ్,మోతె నవీన్, బసంత్ కొచర్ గంగారెడ్డి, రమేష్ రెడ్డి,గొల్ల శ్రీనివాస్ యాదవ్, జుఎష సభ్యులు మల్కి సంజీవ్, విజయ్, సంతోష్ ,యువ నాయకుడు జయరాం, అలాగే పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపొద్దు

**- మండల వైద్యురాలు**

**సూర్య- బిక్కనూర్**



కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష ప్రదర్శించవద్దని, వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, మండల వైద్యురాలు దివ్య చెప్పా రు. శుక్రవారం కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఫార్మసిస్ట్ స్వామి, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు

# బీజేపీ లో తన సత్తా నిరూపిస్తా

**-మాజీ ఎంపీపీ**

**సూర్య,భీమ్‌గల్**



దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వ లక్షణాలు, పాలన చూసి తానే స్వయంగా బీజేపీ పార్టీ లో చేరినట్టు మాజీ ఎంపీపీ కొండ గోదావరి స్పష్టం చేశారు. శుక్రవారం నామినేషన్ వేసిన అనంతరం బీజేపీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు పూస రాజు తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఐదో వార్డు నుండి పోటీలో ఉన్నట్టు ప్రకటించారు. భీంగల్ మున్సిపల్ కార్యాలయంపై బీజేపీ జండా ఎగురవేయడమే తన లక్ష్యం అన్నారు. బీజేపీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ఏలేటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ఎంపీపీ బీజేపీ లో చేరడం తో పార్టీ మరింత బలోపేతం అయ్యిందని, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి జండా ఎగురవేస్తామని పేర్కొన్నారు. ఇదే ఊపుతో రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడ బీజేపీ తన సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడమే టార్గెట్ గా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమావేశం లో బీజేపీ మండల అధ్యక్షులు అరే రవీందర్, పట్టణ అధ్యక్షులు కనికరం మధు, యోగేశ్వర్ నర్సయ్య, లక్ష్మణ్ గౌడ్, నిచ్చుమొల్ల నవీన్, హరిప్రసాద్, సంధ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# "కుష్టు వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధే..."

**- వైద్యులు.. విజయ భాస్కర్**

**సూర్య బాన్సువాడ రూరల్**




బాన్సువాడా ఏరియా హాస్పిటల్ ఎం సి హెచ్‌లో కుష్టు వ్యాధిపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వైద్యులు విజయ భాస్కర్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి అనేది భయ పడాల్సిన వ్యాధి కాదని, సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని స్పష్టం చేశారు. సమాజంలో ఈ వ్యాధిపై ఉన్న అపోహాలు, భయాలే అసలు సమ స్యగా మారుతున్నాయని తెలిపారు.కుష్టు వ్యాధి చర్మంపై తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు రావడం, ఆ భాగంలో స్పర్శ భావం తగ్గిపోవడం వంటి లక్షణాల తో ప్రారంభమవుతుందని చెప్పారు. ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదిస్తే ఉచితంగా పూర్తి చికిత్స అందుబాటులో ఉంటుందని వివరించారు. కుష్టు వ్యాధిగ్రస్తులను చిన్నచూపు చూడడం వల్ల వారు వైద్య సహాయం తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారని,దీనివల్ల వ్యాధి మరింత ఆలస్యంగా గుర్తించే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైద్యులుతెలిపారు.మహాత్మాగాంధీ కుష్టు వ్యాధిగ్రస్తుల సేవలో చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆయనను స్మరించు కుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల విద్యార్థులు కుష్టు వ్యాధి వ్యాప్తి, కారణాలు, లక్షణాలు, చికిత్స, నివా రణపై వివరించడంతో పాటు నాటికలు,ర్యాలీ ద్వారా ప్రజ ల్లోకి సందేశాన్ని తీసుకెళ్లారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు సామాజి క మద్దతు అందించాల్సి న అవసరం ఉందని, అవగాహన తోనే ఈ వ్యాధిని సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించ వచ్చని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి, లక్షణాలు కనిపిస్తే ఆల స్యం చేయకుండా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల్కొండ ఎస్సై శైలేందర్ రావడం జరిగినది ఎస్సై మాట్లాడుతూ యువత వ్యసనాలకు బానిస కాకుండా మంచినడవాలని తెలియజేశారు,ధర్పల్లి ప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ ఇప్పటినుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణ ంగా చదివి భవిష్యత్తులో మంచి మార్గం ని ఎంచుకోవాలని తెలియజేశా రు,కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ రజిద్దీన్ మాట్లాడుతూ పరీక్షాలకి సమయం తక్కువ ఉన్నందున ఇప్పటినుండే కష్టపడి చదివి కళాశాలని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉంచాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది అనంతరం కళాశాలలో గేమ్స్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు,ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి మహిళా సంఘాల ఘన సన్మానం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మహిళా సమైక్య భవనంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కీసర్ కృష్ణ, ఉపసర్పంచ్ బూరుగుపల్లి వెంక గౌడ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ వర్గర్లను 95 మహిళా సంఘాల తరపున శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, మూడు గ్రామ సంఘాల నాయకులు, సీసీ గంగా ప్రసాద్ పాల్గొని పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు.

## ప్రతి ఒక్కరూ మహాత్ముని బాటలో నడవాలి

**- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్**

**సూర్య- బిక్కనూర్**



జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండలంలోని రామేశ్వర్ పల్లిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ అధ్యక్షులు ఎడ్ల రాజ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,గ్రామ సర్పంచ్ చేపూరి రాణీ రాజు, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్,విడిసి అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ తక్కల బాపు రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నాగర్తి భూమ్ రెడ్డి,వార్డు సభ్య లు మద్ది కృష్ణారెడ్డి, శశి కుమార్,పనాసరాజు, చంద్రకళ, లావణ్య లక్ష్మా రెడ్డి,భవాని ధర్మ స్వామి,మన్నే కళ్యాణి రవి, పంచాయతీ సెక్రటరీ శ్యామ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సాయి తేజ, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గది నిర్మాణ దాతకు సన్మానం

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని గాడిల హనుమన్ ఆలయం వద్ద గది నిర్మాణానికి కృషి చేసిన దాతకు శుక్రవారం ఘనంగా సన్మానం చేపట్టారు. గాడిలా హనుమాన్ ఆలయం వద్ద సుమారు 5 లక్షల రూపాయలతో రాజుల దేవి శ్రీనివాస్- ప్రమీల దంపతులు సొంత డబ్బుతో గది నిర్మాణానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భవనానికి నిర్మాణానికి కృషి చేపట్టారు. భవనం పూర్తయిన సందర్భంగా ప్రారంభోత్సవాన్ని వారి దంపతుల చేతు మీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా దంపతులను గాడిలా హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం ప్రచారం

**సూర్య రెంజల్**



తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం ప్రచారం నిర్వహించినట్లు ఉపాధ్యాయులు పి జీ టీ ఉర్దూ ఉపాధ్యాయుడు జలీల్ బేగ్ తెలిపారు. రెంజల్ మండలంలోని సాటాపూర్ ఉర్దూ మీడియం మరియు నీలా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు గ్రామస్తులకు కలిశారు. చందూర్ లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి(అన్ని వర్గాలవారికి) 6,7,8, తరగతులలో(మైనారిటీ వర్గాల వారికి మాత్రమే), ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సి.ఇ.సి ఒ హెచ్.ఇ.సి గ్రూపులలో (అన్ని వర్గాలవారికి)అడ్మిషన్లు ప్రారంభమయ్యాయయి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జావీథచిద్దిన్, మాజీ సొసైటీ చైర్మన్ సాయ రెడ్డి, భూమారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## సాలూర మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా వేడుకలు

**సూర్య బోధన్**



సాలూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ వివిధ ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు. చదువులో రాణించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల క్రమశిక్షణ, సృజనాత్మకతను ప్రశంసించారు పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ శశిభూషణ్ సాలూరు సర్పంచ్ లావణ్య, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్, కాంగ్రెస్ పార్టీ సాలుర మండల అధ్యక్షుడు రవి, ఖాజాపూర్ అశోక్, ఖాజాపూర్ సర్పంచ్ నాగయ్య, ఫతేపూర్ సర్పంచ్ నూర్ అహ్మద్, ఇల్తెపు శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకో

**సూర్య బీబీపేట**



మండల కేంద్రంలో మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ అసిఫ్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి రోడ్డుపై ఫ్యామిలీతో నిరసన తెలుపుతూ అక్కడ ఉన్న పోలీస్ అధికారితో బూతు మాటలు తిడుతూ ముస్లిం పోలీస్ అధికారిని ఇష్టం వచ్చినట్టు తిట్టడం సరైన పద్ధతి కాదని . మతం పేరుతో తుర్కోడు అని నోటికి వచ్చిన విధంగా ఒక వర్గం ప్రజలను కించపరుస్తూ మాట్లాడిన కౌశిక్ రెడ్డి నీ పద్ధతులు మార్చుకొని గతంలో నీ బ్రతుకు ఒకసారి ఆలోచించుకో ప్రాణ బిక్ష పెట్టుమని నువ్వు నీతో పాటు నీ ఫ్యామిలీ మొత్తం ఓటు అడుక్కున్నారు ముస్లిం సోదరుల కాళ్ళు మొక్కి ఆరోజు ఓట్లు వేయించుకొని ఈరోజు మదమెక్కి ఒక మతాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నావ్ తస్మాత్ జాగ్రత్త నీ అహంకారపూరితమైన మాటలను ముస్లిం సమాజం మరియు ప్రజలు ఉపేక్షించరు కచ్చితంగా వచ్చే ఎలక్షన్లో నీకు ఓటుతో బుద్ధి చెప్తారని మాజీ కోఆప్షన్ సభ్యులు ఆసిఫొదిన్ అన్నారు. మీరు అన్న మాటలకు క్షణమే క్షమాపణ చెప్పాలి లేకుంటే నీపై చట్టపరంగా పోరాడుతామని తెలియజేయడం జరిగింది.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన

# జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సందర్శించి పరిశీలించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో గత బుధవారం నుంచి మూడు రోజులుగా నామినేషన్ల స్వీకరణ జరుగుతున్నదని తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ తేదీ 31వ తేదీ కాగా, తదుపరి



ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు అందిన నామినేషన్ల సంఖ్య, నియమించిన ఆపరేటర్ల వివరాలు, అభ్యర్థుల సంఖ్య, ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి బృందాల ఏర్పాటు, శిక్షణ తరగతుల నిర్వహణ, వెబ్ కాస్టింగ్ సదుపాయం, ప్రింటింగ్ ప్రెస్ వివరాలు, బ్యాలెట్ బాక్సుల సరఫరా తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీవో వీణ,మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసీల్దార్ జితేందర్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో

# సామాజిక బాధ్యత అనే అంశంపై...అవగాహన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కామారెడ్డి వారు (శని వారం) నాడు ఉదయం కామారెడ్డి లోని కళాభారతి హాల్ నందు “మహిళలు మరియు పిల్లల రక్షణ –సామాజిక బాధ్యత” అనే అంశంపై ఒకరోజు సెన్సిటైజేషన్ (అవగాహన) కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జస్టిస్ పి శ్యామ్ కౌశ్య గౌరవనీయ న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైదరాబాద్ గారు, నర్సింగ్ నందుగౌరవనీయ న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మరియు కామారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి గారు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు .ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహిళలు మరియు పిల్లల హక్కులు, గౌరవ పరిరక్షణ, చట్టపరమైన రక్షణలు, దుర్వినియోగ నివారణ, బాధితులు వెంటనే ఫిర్యాదు చేయాల్సిన అవసరం, అలాగే సమాజ భాగస్వామ్యంతో న్యాయం మరియు భద్రత సాధించే విధానాలపై విస్తృత అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శులు, కమ్యూనిటీ పెద్దలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కళాశాల విద్యార్థులు, పారా లీగల్ వాలంటీర్లు , కమ్యూనిటీ మెడియేషన్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. అనంతరం గౌరవనీయ న్యాయమూర్తులు కామారెడ్డి ఆర్‌డిఓ కార్యాలయంలో న్యాయ సహాయ కేంద్రం (లీగల్ ఎయిడ్ క్లినిక్) ను ప్రారంభించనున్నారు. దీని ద్వారా ముఖ్యంగా వృద్ధులకు ఉచిత న్యాయ సేవలు మరింత సులభంగా అందు బాటులోకి రానున్నాయి. అలాగే కామారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో తల్లి పాలిచ్చే గది మదర్ ఫీడింగ్ కేబిన్ ను కూడా ప్రారంభించి, ప్రజలకు అనుకూలమైన న్యాయ మౌలిక సదుపాయాల కల్పనకు న్యాయవ్యవస్థ కట్టుబాటును చాటనున్నారు. అనంతరం కామారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులతో పరస్పర సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగాడా. సిహెచ్.వి.ఆర్. ఆర్. వరప్రసాద్, గౌరవ ప్రధాన జిల్లా న్యాయ మూర్తి & చైర్మన్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కామారెడ్డి, టి. నాగరాణి, కార్యదర్శి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కామారెడ్డి , జిల్లాలోని సంబంధిత అన్ని వాటాదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# కుష్ఠి వ్యాధి నివారణ పక్షోత్సవాలు

### - లెప్రసీ వ్యాధి పట్ల అపోహలు వద్దు -వైద్య శాఖ అధికారులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

లెప్రసీ వ్యాధిపట్ల అపోహలు వద్దు శుక్రవారం రోజు అనగా జనవరి 30న 2026 మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని లింగంపేట్ పిహెచ్సి లోని వండ్రికల్ లెప్రసి కాలనీ గ్రామంలో కుష్టి వ్యాధి వ్యతిరేక దినం సమావేశం నిర్వహించి కుష్టి వ్యాధి ఎలా సోకుతుంది వాటి లక్షణాల గురించి మాట్లాడి జనవరి 30ని కుష్టి వ్యతిరేక దినముగా భావించాలని మహాత్మా గాంధీజీ కుష్టి వ్యాధి నివారణకు చేసిన కృషి వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన వర్ధంతి రోజైన జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు ఈ 15



రోజులు జిల్లా వ్యాప్తంగా ఈ స్పర్శ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ఎస్ ఎల్ ఎ సి నిర్వహించబడుతుంది అనంతరం కుష్టి వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయించినాము కుష్టి వ్యాధి నివారణ పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలలో సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని సూచించాము మన కామారెడ్డి జిల్లాను కుష్ఠ రహిత జిల్లాగా మార్చాలని చెప్పినాము లెప్రసీ కాలనీలోని రోగులకు దుప్పట్లు సెల్ఫ్ కేర్ కిట్స్ మందులు ఇచ్చినాము ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్ జి ప్రదీప్ కుమార్ డిపిఎమ్ఓ కే జీవన్ ఇన్చార్జ్ డెమో వేణుగోపాల్ ఇన్చార్జి డిపిహెచ్ఎన్ జానా భాయ్ రిటైర్డ్ డిపిఎంఓ లక్ష్మీనారాయణ సర్పంచ్ చందన సెక్రటరీ వెంకట్రామ చారి మరియు లింగంపేట పిహెచ్సి మెడికల్ అండ్ హెల్త్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

**సూర్య రెంజల్**

మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పెండింగ్ బిల్లుల బాధితులు ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిశారు. శుక్రవారం నిజామాబాద్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి ఇందిరమ్మ పథకంలో మంజూరైన తమ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న వాటికి బిల్లులు రాకుండా, ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. ఇందిరమ్మ



ఇండ్ల మంజూరు వచ్చినప్పటికీ దాని ప్రకారమే సుమారు ఐదుగురు లబ్ధిదారులు మొదటి విడతలని పనులను ప్రారంభించామని తరువాత ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం ఇండ్లను కట్టుకోవాలని లేనియెడల బిల్లులు రావని తెలిపారని, తమకు ముందు సమాచారం ఇవ్వలేదని బాధితులు ఎమ్మెల్యేకు తెలిపారు. మీరు వెంట రెంజల్ గ్రామ నాయకులు చుక్క రాజు, చీలం రాకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా మంగళి ఎల్లయ్య నియామకం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ బిసి సంక్షేమ సంగం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కామారెడ్డి జిల్లా బిసి ప్రెసిడెంట్ గా మంగళి ఎల్లయ్య ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని నాకు ఇవ్వడంపై బాధ్యతలతో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన పూర్తి బాధ్యతలతో పని పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు కామారెడ్డి జిల్లాలో పర్యటించి గ్రామస్థాయిలో మండల స్థాయిలో డివిజన్ స్థాయిలో బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ బతిని రామా గౌడ్ ఉమ్మడి జిల్లా మహిళ అధ్యక్షులు గైనికడి విజయ లక్ష్మి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకు ప్రాణం పోసిన హన్మాండ్లు

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండల కేంద్రంలో గత నాలుగు సంవత్సారాల క్రితం జాతీయ రహదారి వేడల్పులో భాగంగా తొలగించిన చెట్లను, హరిత హారం కార్యక్రమంలో భాగంగా కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన పేర్ని శివతాండవం కళాకారుడైన ముద్రవేణి హన్మాండ్లు అతని స్నేహితుడు గుగ్గిలం దేవరాజు సహకారంతో కలిసి శ్రీగిరి గుట్ట వద్దకు క్రేన్ల సహాయంతో చెట్టును తీసుకువచ్చి కన్యక వాసవి పరమేశ్వరీ ఆలయం వద్ద ఈ చెట్టును నాటారు. ఈ రోజుకి 5 సంవత్సరాంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎఫ్ఆర్ఓ ఆర్.రవీందర్ మాట్లాడుతూ ట్రాన్స్ ప్లాంటింగ్ చేస్తే 100 సంవత్సరాల చెట్టును కూడా బతికించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఆర్ఓ శ్రీనివాస్, ఎఫ్ బి ఓ ఎర్రం వరుణ్, సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు భోగ రామస్వామి,బుచ్చి మల్లయ్య,రచయిత్రి మగ్గిడి లక్ష్మి,ముద్రవేని హన్మాండ్లు, వార్డు సభ్యులు లోలం,సురేష్, నవీన్,గ్రామకమీటి,ఫారెస్ట్, గ్రామ పంబాయతీ సిబ్బంది పాల్గోన్నారు.

## విద్యార్థుల అభ్యసన అభివృద్ధి కి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలి

### - మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వర్

**సూర్య బాల్కొండ**



విద్యార్థుల అభ్యసన అభివృద్ధి కి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలి విద్యార్థుల అభ్యసన అభివృద్ధికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని బాల్కొండ మండల విద్యాశాఖాధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో జరిగిన పాఠశాలల సాముదాయిక సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రస్తుతం రాబోయే పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని నిరంతరం కృషి చేయాలని సత్ఫలితాలు సాధించాలని కోరారు వివిధ స్థాయిలలో ఉన్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని అన్నారు .6 నుండి 9వ తరగతి వరకు కూడా అభ్యస నాభివృద్ధి కార్యక్రమం వివిధ పాఠశాలల్లో ఎలా నిర్వహింపబడుతూ ఉందో ఉపాధ్యాయులు గ్రహించి విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు ఉపాధ్యాయ వృత్తి పరమ పవిత్రమైనదని వృత్తిని దైవంగా భావించాలని సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విషయ నిపుణులు పద్య కోకిల అష్టావధాని డాక్టర్ ఓం ప్రకాశ్ సముదాయ సమావేశ కార్యదర్శి శ్రీ లక్ష్మి , మరొక ఆర్.పి నాగుల రాజేందర్ గౌడ్ అధిక సంఖ్యలో ఉపాధ్యాయులుపాల్గొన్నారు

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ క్రీడా పోటీలు.

## - ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

**సూర్య, నాగిరెడ్డి పేట్,**
గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. శు క్రవారం మరాాడల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడలను ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ తాసిల్దార్ రాజేశ్వర్, స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, ఇంచార్జ్ ఎంఈఓ వెంకటరామరెడ్డి, గోపాల్ పేట్ సర్పంచ్ లతో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుందన్నారు. అలాగే తాము ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయి ఛాంపియన్లుగా ఎదుగొచ్చన్నారు. సీఎం కప్ క్రీడల ద్వారా ప్రభుత్వం యువతకు, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు. ముందుగా గ్రామ స్థాయిలో మూడు రోజులపాటు, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో గెలుపొందిన జట్లను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు. అక్కడా ప్రతిభ చూపితే నియోజకవర్గ స్థాయిలో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, ఇంచార్జ్ తాసిల్దార్ రాజేశ్వర్, స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, ఇంచార్జ్ ఎంఈఓ వెంకటరామరెడ్డి, గోపాల్ పేట్ సర్పంచ్, వ్యాయామ ఉపాధ్యాయులు సభా కృష్ణ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయక ఆగమాగం చేస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## - ప్రజలకు ఇచ్చిన హామీలు అడుగుతారని - పక్క దేశాలకు పారిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## - బి అర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్

**సూర్య ఎల్లారెడ్డి**
తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో చేతగాక ప్రజలను పక్కదారి పట్టించడానికి పక్క దేశానికి వెళ్ళిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద శు క్రవారం బారాస కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొన్నారు, ఆయన గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండలంలోని ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట లింగంపేట గాంధారి మండలాల చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సురేందర్



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసిన అభివృద్ధి పట్ల రాష్ట్ర ఎంతో ముందుకు సాగిందని ప్రజా ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఏక్కడేసిన గొంగడి అక్కడే ఉందని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు 6 గ్యారంటీ లు 420 హామీలు నీటిపాలయ్యాయని నేడు మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలను మభ్యపరచడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పైన ఫోన్ టాపింగ్ సీట్ అనే నేపంతో ఆరోపణలు వెదజల్లుతున్నారని దేనికైనా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని భయపడేది లేదని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ రాస్తారోకోలో మండిపడ్డారు. అనంతరం గాంధీ చౌక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై భారతీయ రాష్ట్ర సమితి నాయకులు అధిక సంఖ్యలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి మాజీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఏగుల నర్సింలు లింగంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముదాం సాయిలు,, నాగిరెడ్డిపేట మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య నాగిరెడ్డిపేట మండల మాజీ జెడ్పిటిసి ఉమ్మన గారి మనోహర్ రెడ్డి, గాంధారి, తడవాయి, మండలాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

## - అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ - పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

**89 నిజామాబాద్**
: మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ చివరి రోజైన శుక్రవారం నాడు కలెక్టర్ ఇలా త్రిపాఠి విస్తృతంగా పర్యటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా నిజామాబాద్ నగరంలోని బడా బజార్ వాటర్ ట్యాంక్ మున్సిపల్ జోన్ ఆఫీసును సందర్శించి నామపత్రాల స్వీకరణ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. చివరి రోజున సాయంత్రం 5.00 గంటల లోపు వచ్చిన వారికి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారా అని గమనించారు. నామినేషన్లు అందించేందుకు స్వీకరణ కేంద్రం ఆవరణలో నిరీక్షిస్తున్న వారికి అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించి, తాగునీరు వంటి వసతులు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు సమర్పించిన వారి వివరాలను పక్కాగా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన





అఫిడవిట్ లను నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**


లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. శుక్రవారం ఎల్లారెడ్డి క్యాంపు కార్యలయంలో ఎమ్మెల్యేను కలిసి గ్రామ అభివృద్ధి గురుంచి చర్చించారు. ఎమ్మెల్యేను కలిసిన వారు కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు కిష్టాగౌడ్,ఉప సర్పంచ్ మన్నే బాలయ్య,వార్డ్ మెంబర్స్ అంజగౌడ్, ఆంజనేయులు,యూత్ అధ్యక్షులు శివ యాదవ్,తదితరులు ఉన్నారు.

# సీఎం కప్ క్రీడోత్సవాల ముగింపు ..

**సూర్య రాజంపేట**


రాజంపేట మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట మండల స్పెషల్ ఆఫీసర్ అపర్ణ హాజరయ్యారు. కార్యక్రమంలో సీఎం కప్ కమిటీ చైర్మన్, ఎంపీడీవో బాలకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి పూర్ణచంద్రరావు, గ్రామ సర్పంచ్ శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఇమ్రాన్ పాల్గొన్నారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీవిద్య, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వామి గౌడ్, వివిధ పీడీలు, పీఈటీలు, గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు హాజరై క్రీడాకారులను అభినందించారు. క్రీడలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని అతిథులు పేర్కొన్నారు.

# నిజామాబాద్ నగరంలో నీ 42వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కేశ మహేష్ నామినేషన్..

**సూర్య ఇందూరు.**


నిజామాబాద్ నగరంలోని 42వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కేశ మహేష్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఒక సెట్ నామినేషన్ వేయగా శుక్రవారం మరో రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. గతంలో 2014లో బొబ్బిలి వీధి నుంచి కేశ మహేష్ కార్పొరేటర్ గా గెలుపొందారు.

# నాగిరెడ్డిపేటలో ఘనంగా గాంధీ వర్ధంతి

**సూర్య, నాగిరెడ్డి పేట్**


నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం మాజీ జడ్పిటిసి ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు కాంట్రాక్టర్ గాంధీ విగ్రహం తొలగించడం బాధాకరం అని అన్నారు. మహానీయుల విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ వంశీ కృష్ణ గౌడ్, బాలాజీ, మసూద్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం కాపాడడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## - లింగంపేట్ ఎంపీడీఓ నరేష్

**సూర్య,లింగంపేట్**


పర్యావరణం కాపాడడంలో ప్రతి ఒక్కరు పెట్టిన మొక్కలకు నీళ్లు పోసి భాగస్వాములు కావాలని ఎంపీడీఓ నరేష్ అన్నారు. శు క్రవారం లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్ధు గ్రామంలో వాటర్ డే పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవర్ణలో మొక్కలకు నీళ్లు పోశారు. ఈ సందర్బంగా ఎంపీడిఓ మాట్లాడుతూ గ్రామస్థాయి ఉద్యోగులు ప్రతి శుక్రవారం పాఠశాలల వద్ద పెట్టిన మొక్కలకు నీళ్లు పొసే పద్ధతిని అలవర్చు కోని మొక్కలను దక్కించి పర్యావరణం కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రత్యూష సాయిరాం గోకుల్,ఏఎన్ఎం రాజమణి,ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మక్క శౌర్యం సారలమ్మ ధైర్యం

## - వీరత్వానికి ప్రతీకలుగా వనదేవతలయ్యారు.- మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్

**44 సూర్య జూలపల్లి.**

సమ్మక్క– సారలమ్మలు ధీర వనితలు నారీభేరి మోగించి వీరత్వానికి ప్రతీకలు నమ్మిన జనం కోసం, నమ్ముకున్న విలువల కోసం, జాతి ఆత్మాభిమానం కోసం కాకతీయ సేనలకు ఎదురొడ్డి నిలిచి అపార పోరాట పటిమను ప్రదర్శించి ప్రాణాలు త్యజించి అందరి హృదయాల్లో వన దేవతలుగా నిలిచారని జూలపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు బొద్దుల లక్ష్మణ్ అన్నారు. సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని అబ్బాపూర్ పోచమ్మ గుట్టకు వెలిసిన వనదేవతల గద్దెలను సందర్శించి శుక్రవారం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనదేవతల చల్లని చూపు ప్రజలపై మెండుగా ఉండాలని ప్రకృతి సహకరించి ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, పసిడి పంటలతో విలసిల్లాలని కోరినట్లు తెలిపారు.మట్టిలో కలిసిపోయి పుడమితల్లిని పుణ్యభూమిగా మార్చి ఆదివాసుల కోసం అసువులు బాసి సమ్మక్క సారలమ్మలు దేవతలయ్యారని,తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనపై జమీందారు, దేశ్‌ముఖ్‌ల దౌర్జన్యాలు,దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా వెల్లువెత్తిన నక్సల్బరీ ఉద్యమాలు,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలోనూ సమ్మక్క– సారలమ్మల పోరాట స్ఫూర్తి కనిపిస్తుందని పేర్కొన్నారు.ఆయనను జాతర కమిటీ సభ్యులు, సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు.





# అమ్మవారి చల్లని చూపు ప్రజలందరి పై ఉండాలి

## - కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**

– బేడీల మైసమ్మ తల్లి అమ్మవారి చల్లని చూపు జిల్లాలోని ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నట్లు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం జుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామ శివారులో గల బేడీల మైసమ్మ తల్లి ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడారు. బేడీల మైసమ్మ తల్లి చల్లని చూపుతో జిల్లాలో వర్షాలు పుష్కలంగా కురువాలని, పాడి పంటలు సమృద్ధిగా



పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉన్న అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతా కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బంజపల్లి సర్పంచ్ ఏలే సుగుణమ్మ, ఉప సర్పంచ్ అనీస్ పటేల్, వార్డు మెంబర్లు కృష్ణ మూర్తి, సాయిలు, కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల రమేష్, రాములు, ధీరు భాయ్, జమీల్, మౌలాజీ, చాకలి రాములు, కార్యకర్త లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్టీటీ సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక..

**సూర్య బాన్సువాడ రూరల్.**

బాన్సువాడ పట్టణంలో ఎస్టీటీ సంఘం బాన్సు వాడ మండల నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ ఆధ్వర్యంలో శుక్ర వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా పవార్ హీరాలాల్‌ను,ప్రధాన కార్య దర్శిగా పోతుగంటి వార్ హను మాన్లును,గౌరవ అధ్యక్షులుగా బెజగం వెంకటరమణను, కోశాధి కారిగా నంద్యాల రవి కుమార్‌ను ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా విజయ్, సిహెచ్ విజయ్ కుమార్, శ్రీనివాస్ నాయక్‌లను నియమించారు.సలహా దారులుగా సంజయ్ కుమార్, వాజిద్ అలీ, ఉమ్రుద్దీన్‌లను,సంయు క్త కార్యదర్శులుగా శ్రీకాంత్, షహీద్, నాగరాజులను ఎన్నుకున్నారు. మహిళా కార్యదర్శిగా సవిత,స్వర్ణలతలను, మహిళా ఉపాధ్యక్షులుగా సుకన్య, జరినా బేగంలను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ మాట్లాడుతూ,ఎస్టీటీ ఉపాధ్యాయులను ఏకం చేసి వారి హక్కుల సాధన కోసం పోరాటం చేయడంలో ఎస్టీటీ సంఘం ఎల్లప్పుడూ ముందుం టుందని తెలిపారు.



## సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి..

### - నిలువెత్తు బంగారం సమర్పించిన ఎమ్మెల్యే

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో శుక్రవారం సమ్మక్క, సారలమ్మల జాతర మహోత్సవం సందర్భంగా గద్దెలపై కొలువు తీరిన వనదేవతలకు ఎత్తు బంగారం తో మొక్కలను చెల్లించుకున్న అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడే కొలువై ఉన్న గోవిందరాజు, పడిగిద్ద రాజును ఎమ్మెల్యే విజయరమణ రావు దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుకుల్ల, కొలనూరు మిరజాంపేట, హన్మంతునిపేట నారాయణ పూర్, తరుకల మద్దికుంట, పెద్దరాతపల్లి,పలు గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా దాదాపు 8 కోట్ల పై చిలుకు రూపాయల నిధులతో తారు రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆయా గ్రామాలలో అధికారులు మరియు జాతర కమిటీ సభ్యులు మెరుగైన సౌకర్యాలు కల్పించారని అభినందించారు. అలాగే ఆ అమ్మవార్ల ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో రైతులందరూ ఆనందంగా ఉండాలని అమ్మవర్లను వేడుకోవడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుధాకర్ రావు, సర్పంచ్ లు మ్యాడగోని శ్రీనివాస్, సంపత్ రావు, ఉపసర్పంచ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు, ప్రజాప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు యువకులు మరియు గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## బీజేపీ లో చేరిన మాజీ ఎంపీపీ

**సూర్య,భీమ్‌గల్**

మున్సిపల్ ఎన్నికల వేళ భీమ్‌గల్ లో బీఆర్ఎస్ పార్టీ బిగ్ షాక్ తగిలింది. భీమ్‌గల్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీని నమ్ముకుని ఉన్న మాజీ ఎంపీపీ కొండ గోదావరి కుటుంబానికి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చేందుకు నిరాకరించినట్లు సమాచారం మొదటి నుండి పార్టీని నమ్ముకుని ఉన్న తనకు పార్టీ మొండి చెయ్యి ఇవ్వడం తో షాక్ కు లోనైన కొండ గోదావరి అనుకోకుండా బీజేపీ అక్కున చేరింది. నామినేషన్ చివరి రోజు వరకు టికెట్ కొరకు చేసిన ప్రయత్నాలు విఫలం కావడం, చివరికి బీజేపీ నాయకులు పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. రాజకీయ నేపథ్యం ఉన్న కొండ ప్రకాష్ గౌడ్ కుటుంబం టికెట్ నిరాకరణ విషయం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎలాగైనా తాను పోటీలో నిలబడి తన విలువ ఏంటో నిరూపించుకునేందుకు బీజేపీ లో చేరి నామినేషన్ చివరి సమయంలో పట్టణంలోని ఐదో వార్డు నుండి బీజేపీ బలపరిచిన అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. బీజేపీ లో చేరిన మాజీ ఎంపీపీ కొండ గోదావరి ని బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పార్టీ లో చేర్చుకున్నారు. మాజీ ఎంపీపీ తో పాటు ఆమె కుమారులు కొండ రాము గౌడ్, కొండ నర్సా గౌడ్ సహా పలువురు బీజేపీ లో చేరారు.ఈ సందర్బంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కనికరం మధు, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ పూస రాజు భీంగల్ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్మర్ పల్లి లో బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవలు

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండల కేంద్రంలో శ్రీ గిరి క్షేత్రంలో ఆదివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమ్మల కళ్యాణ మహోత్సవ జాతర వేడుకలను నిర్వహించనున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు భోగ రామస్వామి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారిని శ్రీగిరి క్షేత్ర ఆలయానికి తీసుకువచ్చామని,గత మూడు రోజుల నుండి ప్రత్యేక పూజలు,యజ్ఞ హోమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.జాతర వేడుకలు మూడు రోజులు ఘనంగా నిర్వహిస్తున్నామని, రథయాత్ర ఊరేగింపుగా జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలందరికీ అన్నదాన సత్ర కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు కాయ కల్పన

**సూర్య,లింగంపేట్**



ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకే కాయ కల్పన ప్రోగ్రాం చేపట్టడం జరిగిందని ఉత్తునూర్ ఆరోగ్య కేద్రం వైద్యులు సాయికుమార్ తెలిపారు.అయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని కాయకాల్ప కార్యక్రమంలో బాంగంగా సందర్శించారు.లింగంపేట్ మండలంలోని వివిద గ్రామంలో లింగంపేట్ ఆరోగ్య కేంద్రం నుండి ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు,అందాల్సిన సేవలపై ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందును అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రానికి ఇంక ఏమైన వసతులు అవసరమున్నాయని డాక్టర్ ను అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఫారిదా,యాదగిరి,ప్రదీప్,సుభాష్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య బోధన్**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ చివరి రోజైన శుక్రవారం నాడు కలెక్టర్ ఇలా త్రిపాఠి విస్తృతంగా పర్యటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా నిజామాబాద్ నగరంలోని బడా బజార్ వాటర్ ట్యాంక్ మున్సిపల్ జోన్ ఆఫీసును సందర్శించి నామపత్రాల స్వీకరణ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. చివరి రోజున సాయంత్రం 5.00 గంటల లోపు వచ్చిన వారికి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారా అని గమనించారు. నామినేషన్లు అందించేందుకు స్వీకరణ కేంద్రం ఆవరణలో నిరీక్షిస్తున్న వారికి అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించి, తాగునీరు వంటి వసతులు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు సమర్పించిన వారి వివరాలను పక్కాగా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

**- నామినేషన్ దాఖలు చివరి రోజు నేపథ్యంలో కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు**

**- ఎన్నికల నియమావళి అమలులో రాజీ లేదు -- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**- శాంతియుత, నిష్పక్షపాత ఎన్నికలే పోలీస్ శాఖ లక్ష్యం -- జిల్లా ఎస్పీ**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి,**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. బారికేడ్లు, క్యూ లైన్లు భద్రతా సిబ్బంది మోహరింపును ఆయన స్వయంగా పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ... నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని తెలిపారు. అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా గుంపులుగా రావడం, నినాదాలు చేయడం లేదా ర్యాలీలు నిర్వహించడంపై నిషేధం ఉందని స్పష్టం చేశారు. శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం వైపు వచ్చే రహదారులపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లోనే ఉంచాలని, ప్రధాన కూడళ్ల వద్ద నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. జిల్లాలో స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఎస్పీ తెలిపారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్.హెచ్.ఓ నరహరి, కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగ సొత్తు కొనుగోలు చేసిన వ్యక్తి అరెస్ట్ బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

జాతీయ రహదారులపై దోపిడీలు, గ్రామాల్లో ఇళ్ల దొంగతనాలకు పాల్పడిన పార్థి గ్యాంగ్‌కు చెందిన ప్రధాన నిందితుడు భాస్కర్ బాపూరావు చవాన్ (ఎ2)ను గాంధారి పోలీసులు 07.08.2025న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ గ్యాంగ్ పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడగా క్రైమ్ నెం. 78/2025, 309(6), 317(4) కింద కేసు నమోదు చేయబడింది. అలాగే బీర్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించారు. విచారణలో దొంగ సొత్తును మహారాష్ట్రకు చెందిన ఇర్ఫాన్ నూర్ పాషా పఠాన్‌కు విక్రయించినట్లు నిందితుడు భాస్కర్ బాపూరావు చవాన్ వెల్లడించారు.ఈ నేపథ్యంలో, కామారెడ్డి జిల్లా పరిధిలో పిట్లం, బీర్కూర్ పోలీస్ స్టేషన్లలో నమోదైన చోరీ కేసులకు సంబంధించిన దొంగ సొత్తు అని తెలిసినా తక్కువ ధరకు కొనుగోలు చేసి తిరుగుతున్న నేరస్తుడు ఇర్ఫాన్ నూర్ పాషా పఠాన్ (34 సంవత్సరాలు), వృత్తి: బంగారు ఆభరణాల వ్యాపారి, నివాసం: ఉద్గీర్ పట్టణం, లాతూర్ జిల్లా, మహారాష్ట్ర పై పోలీసులు నిఘా పెట్టి, 29.01.2026న హైదరాబాద్‌లో ఆభరణాలు అమ్మేందుకు వచ్చినట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి పట్టుకొని అరెస్ట్ చేశారు.అతని వద్ద నుంచి ఒక్క బంగారు గొలుసు -- 20 గ్రాములు, ఒక్క జత బంగారు బుట్టల కమ్మలు -- 10 గ్రాములు మరో జత బంగారు బుట్టల కమ్మలు -- 5 గ్రాములు, వెండి పట్టే గొలుసులు -- 20 తులాలుస్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ ... "దొంగ సొత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరాదు. ఇలాంటి సొత్తు ఎవరికైనా అందిన ట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.నిందితుడిని పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేసిన బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య, పిట్లం ఎస్ఐ వెంకట్రావ్ ను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ప్రముఖ వ్యాపారవేత్త ముత్యపు వీరేశలింగం గుప్త సతీమణి దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జాజాల,

**-జడ్పీటీసి ల ఫోరం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి,**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముత్యపు వీరేశలింగం గుప్తా గారి సతీమణి ముత్యపు అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆమె కుటుంబ సభ్యులు ద్వాదశ దశదినకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్, మాజీ జడ్పీ చైర్మన్ దాఫేదార్ రాజు, మాజీ జడ్పీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సాయిలు తదితరులు పాల్గొని మృతురాలు ముత్యపులింగమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం.. మొత్తం 342 దరఖాస్తులు!

**సూర్య బోధన్**

బోధన్ మున్సిపాలిటీలో ఎన్నికల సందడి తారస్థాయికి చేరింది. శుక్రవారం నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో అభ్యర్థులు భారీగా తరలివచ్చారు. మొత్తం 38 వార్డులకు గాను నేడు ఒక్కరోజే 270 నామినేషన్లు దాఖలు కాగా, ఇప్పటివరకు అందిన మొత్తం నామినేషన్ల సంఖ్య 342కు చేరుకుంది. పార్టీల వారీగా చూస్తే కాంగ్రెస్ (ఐఎన్సి) నుండి అత్యధికంగా 112 మంది, బీఆర్ఎస్ నుండి 90, ఎంఐఎం నుండి 62, బీజేపీ నుండి 43 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. స్వతంత్ర అభ్యర్థులుగా 19 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అత్యధికంగా 9, 22 వార్డులలో ఒక్కో వార్డుకు 18 చొప్పున నామినేషన్లు దాఖలు కావడం విశేషం.

## వండ్రికల్లో స్పర్శ లెప్రసి పై అవగాహన సదస్సు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వండ్రికల్లో గ్రామంలో స్పర్శ లెప్రసి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని వైద్యాధికారి హిమబిందు తెలిపారు.శుక్రవారం వండ్రికల గ్రామంలో లెప్రసి క్యాంప్ ఏర్పాటుచేసి గ్రామస్తులకు లెప్రసి పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.వంశీ చెస్ట్ హాస్పిటల్ కామారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ వంశీ సౌజన్యంతో 25 మందికి బ్లాంకెట్స్ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్,జిల్లా మాస్ మీడియా అధికారి వేణు,సిహెచ్ఓ జానా బాయ్,డిపిఎంఓ జీవన్,రిటైర్ డిపిఎంఓ లక్ష్మీనారాయణ, సూపర్వైజర్ చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ చారి,ఆరోగ్య కార్యకర్తలు రాజేశ్వరి, ఎలిజబెత్,ఆశా షారమ్మ లు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మున్సిపల్ రెండవ విడత సాధారణ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం నాటికి నామినేషన్ల పర్వం ముగిసింది. పట్టణం లో మొత్తం 12 వార్డులు ఉండగా 113 నామినేషన్ పత్రాలను వివిధ పార్టీ ల అభ్యర్థులు సమర్పించడం జరిగింది. ఉదయం 10 గంటలకు నామినేషన్ల సమర్పణ ప్రారంభం కాగా సాయంత్రం ఐదు గంటల వరకు చివరి రోజు 84 నామినేషన్ లు దాఖలు అయ్యాయి. నామినేషన్ పర్వం ప్రారంభం అయిన మొదటి రోజు 4, రెండో రోజు 25, చివరి రోజు 84 నామినేషన్ పత్రాలు అభ్యర్థులు సమర్పించారు. ముగింపు నాటికి మొత్తం 113 నామినేషన్ పత్రాలు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. బీఎస్పీ నుండి 5, బీజేపీ నుండి 28, కాంగ్రెస్ నుండి 39, బీఆర్ఎస్ నుండి 27, ఇండిపెండెంట్ అభ్యర్థులు 10 మంది, జనసేన, ఇతర స్టేట్ లలో నమోదు చేసుకున్న పార్టీ ల నుండి 4 నామినేషన్ లు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలలో నామినేషన్ లు దాఖలు చేసిన సిపిఎం పార్టీ అభ్యర్థులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిపిఎం పార్టీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కామారెడ్డి పట్టణంలోని ఏడో వార్డులో కందూరి రేణుక, 8వ వార్డులో కందూరి చంద్రశేఖర్, 27వ వార్డులో తోట అలేఖ్య ముదాం అరుణ్ లు సిపిఎం పార్టీ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలు ఊపిరిగా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహించే పార్టీ అని ప్రజలు సిపిఎం పార్టీని ఆదరించి మూడు వార్డులలో విజయనందించాలని కోరారు.

## అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

**- బాలుర వాలీబాల్ విజేత పోల్కంపేట్**

**-బాలికల వాలీబాల్ విజేత శెట్పల్లి సంగారెడ్డి**

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలను గ్రామ సర్పంచ్ కొడ రవీందర్,ఎంపీడీఓ నరేష్,మండల విద్యాధికారి షౌకత్ అలీ లు శుక్రవారం లింగంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభించారు.లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన క్లస్టర్ లెవల్ కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ క్రీడాకారులను వారు పరిచయం చేసుకున్నారు.సీఎం కప్ క్రీడల్లో క్రీడాకారులు మంచి క్రీడా నైపుణ్యం ప్రదర్శించారని ఫిజికల్ డైరెక్టర్ రాజాగౌడ్ తెలిపారు.వాలీబాల్ బాయ్స్ ప్రథమ స్థానం పోల్కంపేట్ జట్టు నిలువగా,ద్వితీయ స్థానం పోతాయిపల్లి జట్టు నిలిచిందని,వాలీబాల్ బాలికల జట్టు ప్రథమ స్థానం శెట్పల్లి సంగారెడ్డి జట్టు నిలువగా,ద్వితీయ స్థానం లింగంపేట్ జట్టు నిలిచిందని,ఖోఖో బాలికల జట్టు శెట్పల్లి క్లస్టర్ ప్రథమ స్థానం నిలువగా,శెట్పల్లి సంగారెడ్డి జట్టు ద్వితీయ స్థానం నిలిచిందని,కబడ్డీ బాలికల జట్టు శెట్పల్లి సంగారెడ్డి ప్రధాన స్థానం నిలువగా,లింగంపేట్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు.నేడు కబడ్డీ బాయ్స్,ఖోఖో బాయ్స్ ఫైనల్ మ్యాచ్ తో పాటు అథ్లెటిక్స్ ఉంటాయని తెలిపారు.గెలుపొందిన విజేతలకు సీఎం కప్ లను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వహీద్ సిద్ధికి,గ్రామ పెద్దలు,వివిధ గ్రామాల నుండి విచ్చేసిన క్రీడాకారులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,బీర్కూర్**

బీర్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అని, అతి చిన్న వయసులో బ్రిటిషర్లకు ఎదురొడ్డి నిలిచిన గొప్ప నాయకుడు భగత్ సింగ్ అని అటువంటి నాయకుని అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు రఘు, విజయ ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, కాంగ్రెస్ నాయకులు శశికాంత్, గాంధీ, సాయబ్ రావు, కొరిమేరఘు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాల మార్కౌట్ చేసిన ఎంపిడిఓ

**సూర్య రాజంపేట**

రాజంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం శుక్రవారం మార్కౌట్ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం సక్రమంగా చేపట్టేలా స్థలాల ను గుర్తించి మార్కింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలకృష్ణ పాల్గొని పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామ సర్పంచ్‌తో కలిసి లబ్ధిదారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత కాలంలో నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు.